# వైఎస్ఆర్-అన్నమయ్య వార్త

తెలుగు జాతీయ దినపత్రిక

శనివారం 16 డిసెంబర్ 2023


మాజీ ఎంపీ పాలకొండ్రాయుడిని కలసిన

## జనసేన నేత ఎల్లటూరు శ్రీనివాస రాజు

రాయచోటి,డిసెంబర్15, ప్రభాత వార్త :
రాజంపేట మాజీ పార్లమెంట్ సభ్యులు సుగవాసి పాలకొండ్రాయుడును శుక్రవారం జనసేన నేత ఎల్లటూరు శ్రీనివాస రాజు కలసిదుశ్శాలువాతోసన్మానించి పుష్ప గుచ్ఛం అందజేశారు. పాల కొండ్రాయుడు రాజకీయ సలహాలు, సూచ నలు తెలియజేశారు. రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ విజయకేతనం ఎగురవేసూవిధంగా రాజంపేట పరిధిలో అన్ని ఎమ్మెల్యే స్థానాలు ఎంపీ స్థానం కైవసం



చేసుకోవాలని పాలకొండ్రాయుడు సూచించారు. అలాగే మాజీ ఆర్టీసీ రీజనల్ చైర్మెన్ ఎద్దుల సుబ్బరాయుడు ను వారి కుమారుడు మాజీ అగ్రికల్చర్ మార్కెట్ చైర్మెన్ విజయసాగర్‌ను కలసి సత్కరించారు. ఈ కార్యక్రమమంలో టిటిడి పాలకమండలి మాజీ సభ్యుడు సుగవాసి ప్రసాద్ బాబు మరియు తెలుగుదేశం జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

## కరెంట్ షాక్‌తో రైతు మృతి



ముద్దనూరు, డిశెంబర్ 15, ప్రభాత వార్త ప్రతినిధి: ముద్దనూరు మండలంలోని ఉప్పలూరు గ్రామం నందు పొలంలో కాపాలకి వెల్లి కరెంట్ తగలడంతో శుక్రవారం రోజు ఒక వ్యక్తి మృతిచెందాడు. వివరాళ్లోకి వెలితే ఉప్పలూరుగ్రామానికి చెందిన 37సంవత్సరాల ఆంజనేశ్వరరెడ్డి తనకు గల చీని తోట ప్రక్కన 2ఎకారాలు వేసిన వంకాయ తోటను జంతువులు నష్టం చేస్తున్నాయని, తన భార్య సునీతతో గురువారం రాత్రి కలిసి పొలం వద్దకు కాపలాపోయి శుక్రవారం తెల్లవారుజామున 1గంటలకు మోటార్ వద్దకు పోగా కరెంటు వైరు కాలికి తగిలి గాయాలవ్వడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. కుటుంబసభ్యుల సమాచారంతో ఎస్ఐ చంద్రమోహన్ ఘటనా స్థలానికి చేరుకొని మృతిక గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జమ్మలమడుగు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తుచేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## పట్టణంలో పార్కుల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు
## ఎమ్మెల్యే నవాజ్‌బాషా



మదనపల్లె, డిసెంబర్ 15 ప్రభాతవార్త : మున్సిపాలిటిపరిధిలో పార్కుల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపట్టనున్నట్లు ఎమ్మెల్యే నవాజ్‌బాషా తెలిపారు. శుక్రవారం సొసైటికాలనీలోని వైఎస్ఆర్ పార్కును ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పట్టణంలోనే సొసైటికాలనీ పార్కు చాలా ఆహ్లాదకరంగా ఉందన్నారు.

## తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకొన్న పారిశ్రామికవేత్త



చంద్రబాబు సమక్షంలో టిడిపిలో చేరిన జయచంద్రారెడ్డి

## ఆగని అన్యాక్రాంతం




ఓబులవారిపల్లె, డిసెంబరు 15, ప్రభాతవార్త:
ఖాళీ జాగా కనిపిస్తే కన్నేస్తారు.. ఆపై కాజేస్తారు యమ దర్జాగా కబ్జా చేస్తున్నారు. అధికారుల అండతో ఇంటి స్థలాల కోట్లాది రూపాయలు విలువ చేసే భూములను కొంత మంది నాయకులు, చోటా నాయకులు, క్షేత్రస్థాయి రెవెన్యూ అధికారులతో లోపాయికారి ఒప్పందాలు కుదుర్చుకుని పని కానిచ్చేస్తున్నారన్న విమర్శలు మెండుగా ఉన్నాయి. ఓబులవారిపల్లె మండలంలోని కడప-చెన్నై ప్రధాన రహదారి కస్తూర్బా పాఠశాల పక్కనే ఉన్న చిన్నఓరంపాడు రెవెన్యూ పొలం సర్వే నంబరులోని 1908 మరియు 1907లో ఉన్న 4 ఎకరాల భూమి కొంత మంది ఉపాధ్యాయులకు గతంలో 5 సెంట్లు చొప్పున ఇంటి స్థలాలు మంజూరు చేశారు. అందులో ఒకటి 50 సెంట్లు పైబడి ప్రభుత్వ భూమి ఖాళీగా ఉండేది. అందులో కూడా కొంత మంది సర్పంచులు ఎంపీటీలు రాజకీయ పరపతి పలుకుబడి ఉన్న వారు అగ్రవర్ణాల వవారు బోగస్ డీ పారాలను సృష్టించుకొని మాకూ ఉందంటూ ప్రగల్బాలు పలుకుతూ స్థలాలు కేటాయింపులు వీరి మధ్య సయోధ్య కుదరక కొందరు కోర్టు మెట్లు కూడా ఎక్కారు. అయితే గత వారం రోజులు క్రితం 5వ తేదీ నుంచి భారీ వర్షాలు రావడంతో జేసీబీ యంత్రాలతో పనులు చేపట్టడం ఆశ్చర్యానికి గురి చేస్తోందని పలువురు ఆరోపిస్తున్నారు. అంతేకా కుండా తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికలు ఫలితాలు రావడంతో కొంత మంది అధికార పార్టీలో నాయకులలో గుండెల్లో గుబులు రేకెత్తించింది. అందుకు వారు చేసే పని హడావిడి అంతా ఇంతా కాదని 1908 సర్వే నెంబరులో ప్రభుత్వ భూమి ఉన్న దాంట్లో బోగస్ ఇంటి స్థలాలు లేవు. 60 లే అవుట్లు వేయించి అందులో 50 డి ఫారాలను సృష్టించి కొంత మంది రెవెన్యూ అధికారులతో లాలూచీ పడి ఒప్పందాలు కుదుర్చుకొని ఇంటి స్థలాల డీకేటి రిజిస్టరు వీరి పేర్లను నమోదు చేసినట్లు విశ్వసనీయ సమాచారం. ఇంత జరుగుతున్నా రెవెన్యూ అధికారులు ఉన్నారా లేరా అన్న సందేహం కలుగుతోంది. ఏది ఏమైనా వచ్చే ఎన్నికల్లో ప్రభుత్వాలు తారుమారు కావచ్చని వదంతులు, అనుమానాలు రావడంతో ఒక్క సారిగా అధికార పార్టీ నాయకులు ఉలిక్కిపడి ఈ ఇంటి స్థలాల భూక్జాబలకు శ్రీకారం చుట్టారన్న వదంతులు వినపడుతున్నాయని పలువురు చర్చించుకు ంటున్నారు. ఇంటి స్థలాలపై ఇంటి దొంగల సహకారం గుట్టురట్టుగా యవ్వారం సాగుతూ ఉందని నిలువెత్తు నిదర్శనంగా ఉందనే ఆరోపణలు ఉన్నాయి. ఇప్పటికైనా జిల్లా కలెక్టరు ఇంటి స్థలాలపై వాటి పట్టాలపై ప్రక్షాళన చేపట్టి అర్హులైన నిరుపేదలకు, నిజమైన పట్టాదారులకు భూములు పంపిణీ చేయాలని పలువురు మేధావులు, సీపీఐ, సీపీఐ సమతా దల్ నాయకులు, మానవ హక్కుల నాయకులు, ప్రజా సంఘాలు కోరుతున్నాయి. ఈ విషయమై తహసీల్దారు పుల్లారెడ్డిని వివరణ కోరగా ఇంటి స్థలాల విషయంలో విచారణ చేపట్టి స్థలాల రికార్డులు పరిశీలించి అర్హులైన వారికి ఇంటి స్థలాలు అందిస్తామని బోగస్ పట్టాలకు ఎటువంటి తావివ్వకుండా తగిన చర్యలు తీసుకుంటామని ఆయన వివరించారు

## అట్టహాసంగా అమర్‌నాథ్‌రెడ్డి
# తిరుమల పాదయాత్ర



### శ్రీవారి సన్నిధికి పాదయాత్ర గొప్ప అనుభూతిఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి

రాజంపేట అర్బన్, డిసెంబరు 15 ప్రభాతవార్త
కలియుగదైవం తిరుమల వేంకటేశ్వరస్వామి సన్నిధికి పదకవితా పితామహుడు తాళ్లపాక అన్నమాచర్యులు వెళ్లిన నడకదారిలో జిల్లా పరిషత్ చైర్మన్ ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి 21వ మహాపాదయాత్ర శుక్రవారం అట్టహాసంగా ప్రారంభమైంది. పాదయాత్రకు ముందు ఆకేపాడు నారంరాజుపల్లెలోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో శ్రీవారి కళ్యాణాన్ని అమర్‌నాథ్‌రెడ్డి దంపతులు నిర్వహించారు. కళ్యాణం అనంతరం శ్రీవారి ఆశీస్సులతో పాదయాత్రకు శ్రీకారం చుట్టారు. పాదయాత్ర ప్రారంభించేముందు ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి అమర్‌నాథ్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సన్మానించారు. అలాగే మున్సిపల్ చైర్మన్ పోలా శ్రీనివాసులరెడ్డి, పలువురు వైసిపి నేతలు పాదయాత్ర ప్రారంభించేముందు ఘనంగా సన్మానించి స్వాగతం పలికారు. అడుగడుగునా ఆకేపాడు గ్రామాల్లో పార్టీ నాయకులు, భక్తులు అమర్‌నాథ్‌రెడ్డికి ఘనస్వాగతం పలికారు. అన్నమాచార్య విద్యా సంస్థల అధినేత చొప్పా గంగిరెడ్డి జాతీయ రహదారిలో స్వాగతం పలికారు. అన్నమయ్య థీమ్‌పార్కు వద్ద మాజీ మార్కెట్‌కమిటి చైర్మన్ పిసి యోగేశ్వర్‌రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్ కూండ్ల వెంకటరమణారెడ్డి, మున్సిపల్ కోఆప్షన్‌సభ్యులు పిండిబోయిన రాముయాదవ్‌లు గజమాలతో అమర్‌నాథ్‌రెడ్డిని సన్మానించారు. రాజంపేట పాతబస్టాండులో మున్సిపల్ చైర్మన్ పోలా శ్రీనివాసులరెడ్డి నిలువెత్తు పూలమాలతో ఘనస్వాగతం పలికారు. పాదయాత్ర ముందు శ్రీవారి ఉత్సవ విగ్రహాలతో రథం వెళుతుండగా వెనుక అమర్‌నాథ్‌రెడ్డి పాదయాత్ర నిర్వహించారు. రాత్రికి అశోక్ గార్డెన్స్‌లో బస చేశారు. పాదయాత్ర సందర్భంగా అమర్‌నాథ్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ 21వసారి వేంకటేశ్వరస్వామి సన్నిధికి కాలినడకన వెళ్లడానికి స్వామి కృపాకటాక్షాల వల్లే సాధ్యమైందన్నారు. పాదయాత్ర అనిర్వచనమైన అనుభూతి ఇస్తుందన్నారు. ఈ అనుభూతిని మాటల్లో చెప్పలేమన్నారు. ప్రజల్లో భక్తిభావం పెంపొందించడమే పాదయాత్ర ప్రధాన ఉద్దేశ్యమన్నారు. అంతేగాకుండా అన్నమయ్య కాలిబాటకు ఎప్పుడైనాఅనుమతి వస్తుందన్న నమ్మకం ఉందన్నారు. పాదయాత్రలో అమర్‌నాథ్‌రెడ్డి వెంట ఆయన సతీమణి జ్యోతి, సోదరుడు అనిల్‌కుమార్‌రెడ్డి,పోలిమురళిరెడ్డి,పాపినేని విశ్వనాథ్‌రెడ్డి తదితరులతో పాటు పెద్దఎత్తున వేంకటేశ్వరస్వామి మాలలు ధరించి పాల్గొన్నారు.

ప్రభుత్వ భవనాలను ప్రారంభించిన

## ఎమ్మెల్యే ద్వారకనాథ్‌రెడ్డి



## నేటి నుంచి ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్టు ఉద్యోగుల పెన్‌డౌన్

తంబళ్లపల్లె, డిసెంబరు 15, ప్రభాతవార్త: తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం శనివారం నుంచి పెన్‌డౌన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు సమగ్ర శిక్షలో పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్టు ఉద్యోగులు విలేకరులకు తెలిపారు



## ప్రశాతం వాతారణంలో పోలింగ్ నిర్వహణకు చర్యలు
## క్లయిమ్ అండ్ అబ్జెక్షన్స్ పక్కాగా పరిశీలన చేస్తున్నాం
## జెసి ఫర్మాన్ అహ్మద్ ఖాన్

రాయచోటి,డిసెంబర్15, ప్రభాత వార్త :
ప్రశాంత వాతావరణంలో పోలింగ్ నిర్వహించేందుకు అన్ని చర్యలు చేపడుతున్నామని జెసి ఫర్మాన్ అహ్మద్ ఖాన్ రాజకీయ పార్టీ నాయకులకు సూచించారు. శుక్రవారం కలెక్టరేట్ లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాలు నందు సాధారణ ఎన్నికల నిర్వహణ పై వివిధ రాజకీయ పార్టీ నాయకులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే సాధారణ ఎన్నికల్లో ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు పకడ్బందీగా చర్యలు చేపడుతున్నామని ఇందుకు రాజకీయ పార్టీ నాయకులందరూ సహకరించాలన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించి మరింత బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. అన్ని పోలింగ్ కేంద్రాలలో మహిళా పోలీసులను ఏర్పాటు చేసి మమిళా ఓటర్లకు ఇబ్బంది లేకుండా చూడడం జరుగుతుందని తెలిపారు. ఓటరు జాబితాకు సంబందించి వచ్చిన క్లయిమ్ అండ్ అబ్జెక్షన్ ను పక్కాగా పరిశీలించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో ఓటరు జాబితా ఇంటింటి పరిశీలన దాదాపు పూర్తయిందని తప్పులు లేని స్వచ్ఛమైన ఓటరు జాబితా రూపకల్పనకు ప్రతి ఒక్కరూ సహకరించాలని తెలిపారు. ఓటరు సమాచారాన్ని ఎప్పటికప్పుడు రాజకీయ పార్టీల నాయకులకు తెలియజేస్తున్నామని ఇందులో ఎటువంటి సందేహాలు ఉన్నా వెంటనే తెలియజేయాలని తెలిపారు.



## స్థానిక సమస్యలకు..
## మండల స్థాయిలోనే పరిష్కారం

పెద్దముడియం ఎంపిడివో కార్యాలయంలో "జగనన్నకు చెబుదాం" మండల స్థాయి స్పందన కార్యక్రమం
జేసీ గణేష్ కుమార్, అసిస్టెంట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, జమ్మలమడుగు ఆర్డీవో శ్రీనివాసులు హాజరు
జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు

కడప, డిసెంబర్ 15 : గ్రామ స్థాయిలోని సమస్యలను.. మండల స్థాయిలోనే అర్జీదారుడు సంతృప్తి చెందేలా పరిష్కారం చూపాలని.. జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు అధికారులకు సూచించారు. శుక్రవారం పెద్దముడియం ఎంపిడివో కార్యాలయంలో.. మండల స్థాయి "జగనన్నకు చెబుదాం" స్పందన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కలెక్టర్ వి.విజయ్ రామరాజు తో పాటు.. జేసీ గణేష్ కుమార్, అసిస్టెంట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, జమ్మలమడుగు ఆర్డీవో శ్రీనివాసులు.. హాజరై ప్రజల నుంచి వచ్చిన అర్జీలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జమ్మలమడుగు ఎమ్మెల్యే డా. ఎం.సుధీర్ రెడ్డి ప్రజల తరపున సమస్యలను తెలియజేస్తూ జిల్లా కలెక్టర్ కు వినతి పత్రాన్ని సమర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.... రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం మేరకు.. గ్రామ స్థాయి సమస్యలు.. మండల స్థాయిలోనే త్వరితగతిన పరిష్కారం అయ్యేలా మండల స్థాయి అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. జిల్లా కేంద్రానికి రాలేని వారి సమస్యలను స్థానికంగానే పరిష్కరించే దిశగా.. మండల స్థాయిలో ప్రతి బుధ, శుక్ర వారాల్లో ఒక్కొక్క రోజు ఒక్కో మండలంలో.. "జగనన్నకు చెబుదాం" స్పందన కార్యక్రమాన్ని నిర్వహించేలా రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రధాన్యతతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు.ప్రజల సమస్యలకు మెరుగైన, వేగవంతమైన పరిష్కారం అందించే దిశగా ప్రభుత్వం "జగనన్నకు చెబుదాం" కార్యక్రమాన్ని అమలు చేస్తోందన్నారు. అర్హతలు ఉండి ప్రభుత్వ పథకాలు అందుకోలేని వారు.. వెంటనే వారి పరిధిలోని సచివాలయాల్లో దరఖాస్తులు సమర్పించి ప్రభుత్వ పథకాల లబ్ది పొందాలన్నారు. "జగనన్నకు చెబుదాం" కార్యక్రమం ద్వారా అందిన దరఖాస్తులను ఆయా శాఖల అధికారులు నిర్లక్ష్యం చేయకుండా వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి హిమాజా రెడ్డి, ఎంపీపీ సుధా, పట్టణ, మండల ప్రజా ప్రతినిధులు, అధికారులు, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## ప్రతి ఒక్కరికీ ఆదర్శనీయం

కడప, డిసెంబర్ 15 :
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆవిర్భావం కోసం పోరాటం చేసి ప్రాణాలర్పించిన అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగం ప్రతి ఒక్కరికీ ఆదర్శనీయం అని.. డిఆర్వో గంగాధర్ గౌడ్ అన్నారు.శుక్రవారం కలెక్టరేట్లోని స్పందన హాలులో అమరజీవి పొట్టి శ్రీరాములు 71 వర్ధంతి సంస్మరణ సభ డిఆర్వో గంగాధర్ గౌడ్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డిఆర్వో తోపాటు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కౌసర్ భాను, బీసీ కార్పొరేషన్ ఈడి ఎస్.జయసింహ, బీసీ సంక్షేమశాఖాధికారి డా.వి. బ్రహ్మయ్య, కలెక్టరేట్ ఏ.ఓ.విజయ్ కుమార్, డిసిహెచ్ఎస్ డా.హిమదేవి హాజరయ్యారు.
ఈ సందర్భంగా డిఆర్వో గంగాధర్ గౌడ్ మాట్లాడుతూ... అప్పట్లో ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం కోసం వరుసగా 58 రోజుల పాటు నిరాహార దీక్ష చేసి, చివరికి డిసెంబర్ 15వ తేదీన ప్రాణాలర్పించిన మహనీయులు అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు తెలుగు వారందరికీ ఆదర్శనీయం అని కొనియాడారు. దేశంలోని భాషా ప్రయుక్త రాష్ట్రాలకు అశేష స్ఫూర్తిగా నిలిచిన ఆయన మన తెలుగువారని చెప్పుకోవడం గర్వకారణం అన్నారు.మానవులంతా ఒక్కటే కుల మత భేదం ఉండకూడదనే నినాదంతో ముందుకు వెళ్లే వారన్నారు. దేశంలో కుల వివక్షత అధికంగా ఉన్న ఆ రోజుల్లో.. ప్రత్యేక ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉద్యమం సామాన్యంగా మొదలై తీవ్రరూపం దాల్చి ప్రజలలో అలజడి రేపిందన్నారు. అప్పటికే నిరాహార దీక్ష చేస్తున్న పొట్టి శ్రీరాములు గారు 1952 డిసెంబర్ 15న అర్థరాత్రి తన ఆశయ సాధనకు ప్రాణాలర్పించి అమరజీవి అయ్యాడన్నారు. తెలుగు వారి ఆత్మ గౌరవం కోసం.. ప్రత్యేక రాష్ట్రం కావాలని గాంధేయ మార్గంలో పోరాటం చేసి ప్రాణాలర్పించిన అమర జీవి త్యాగాన్ని ఈ తరం యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు.
కార్యక్రమానికి ముందుగా.. గౌరవ అధ్యక్షులు అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి



## నిరుద్యోగ యువతను ఓటు అడిగే అర్హత కోల్పోయిన జగన్
### రాష్ట్ర తెలుగుయువత అధికార ప్రతినిధి నల్లబోతుల నాగరాజు

ప్రొద్దుటూరు డిసెంబర్ 15, ప్రభాతవార్త: రాష్ట్రంలో జరిగిన 2024 ఎన్నికలలో ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ విడుదల చేసి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తానని మోసం చేసిన సీఎం జగన్ నిరుద్యోగ యువతకుఓటు అడిగే అర్హత కోల్పోయారని రాష్ట్ర తెలుగుయువత అధికార ప్రతినిధి నల్లబోతుల నాగరాజు విమర్శించారు. ఈ సంధర్భంగా శుక్రవారం ఆయన పత్రికా ప్రకటన విడుదల చేశారు. 2024ఎన్నికల సమయంలో ఒక్క అవకాశంఇవ్వాలంటూ ప్రజలను మభ్యపెట్టి అదలం ఎక్కిన సీఎం జగన్ ప్రతి సంవత్సరం జనవరి 1వ తేదిన జాబ్ క్యాలెండర్‌ను విడుదల చేసి రాష్ట్రంలో ఖాలీగా ఉన్న 2లక్షల 36వేల ఉద్యోగాలను భర్తి చేస్తానని చెప్పి నిరుద్యోగులనుమోసం చేసిన వ్యక్తి ఎవరైనా ఉన్నారంటే అది జగన్‌మోహన్‌రెడ్డి అని విరుచుకుపడ్డారు. రాష్ట్రంలో బీసీలకు కార్మికులకు దళితుల అబివృద్ధికి ఏమి చేయకుండా ద్రోహిగా మిగిలారని దుయ్యబట్టారు. సీపీఎస్ రద్దుచేస్తామని చెప్పిమోసం చేసిన ఘనత సీఎం జగన్‌కే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుయువత జిల్లా కార్యదర్శి యమ్మనూరు ఆంజనేయులు,పట్టణ కార్యదర్శి పల్లా సాయిరాం, ఎస్సీ నాయకుడు చెన్నయ్య, రమణలు పాల్గొన్నారు.



## అధిక విద్యుత్ చార్జీలపై బీజేపీ ధర్నా

ప్రొద్దుటూరు, డిశెంబర్ 15, ప్రభాతవార్త: రాష్ట్రంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిన నాటి నుండి విద్యుత్ చార్జీలు 26సార్లు పెంచి సామాన్యుల నడ్డి విరుస్తోందని బీజేపీ జిల్లా అధ్యక్షులు వంగల శశిభూషన్‌రెడ్డి, ప్రొద్దుటూరు బీజేపీ కన్వీనర్ గొర్రె శ్రీనివాసులు విమర్శించారు. శుక్రవారం బీజేపీ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు రాష్ట్ర ప్రభుత్వం అధిక విద్యుత్ చార్జీలపై స్థానిక బీజేపీ కార్యాలయం నుండి ర్యాలీగా బయలుదేరి ప్రభుత్వానికివ్యతిరేకంగా నినాదలు చేస్తూ విద్యుత్ కార్యాలయానికి చేరుకొని ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో పెరిగిన అధిక విద్యుత్ చార్జీలతో సామాన్యుని నడ్డి విరుస్తోందని విమర్శించారు. వైసీపీ పాలనలోఇప్పటికే 8సార్లు విద్యుత్ చార్జీలు పెంచిన ఘనత జగన్‌కే దక్కుతుందన్నారు. వివిధ రకాల చార్జీలు, సెస్సు చార్జీల రూపంలో ప్రజలపై మరింత భారాన్ని మోపటమే కాకుండా విద్యుత్ కొనుగోలు విశయంలో ప్రభుత్వం అవినీతికిపాల్పడుతుందని వారు ఆరోపించారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ చార్జీలను తగ్గించాలని డిమాండ్‌చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోనేటి ప్రదీప్‌కుమార్ రెడ్డి, రాష్ట్ర మహిళా మోర్చా ట్రెజరర్ సివిజయలక్ష్మి, జిల్లా మైనార్టీ మోర్చా అధ్యక్షులు జబీవుల్లా, జిల్లా కార్యదర్శి సుబ్రమణ్యం, పట్టణ అధ్యక్షులు వంకధార నరేంద్రరావు, బీజేపీ నాయకులు నరేష్, రవి, గురుప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## మండల స్థాయి నుండి జిల్లా స్థాయికి ఎంపికైన వైజ్ఞానిక ప్రదర్శనలు

ముద్దనూరు, డిశెంబర్ 15, ప్రభాతవార్త ప్రతినిధి: జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో శుక్రవారం జరిగిన వైజ్ఞానిక ప్రదర్శనలో మండల స్థాయి నుండి జిల్లా స్థాయికి వ్యక్తిగత విభాగంలో జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల విధ్యార్థిని కరిష్మా, గైడ్ టీచర్ జయాకర్ ఆధ్వర్యంలో వాటర్ ప్యూరిఫికేషన్ సిస్టం, గ్రూప్ విభాగంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉప్పలూరు విద్యార్థులు శివాజి మరియు ముని కార్తీక్ గైడ్‌టీచర్‌శ్రీనివాసుల రెడ్డి ఆధ్వర్యంలో ఆటోమేటిక్ లేసర్ లైట్ నందు, ఉపాధ్యాయ విభాగంలో జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయురాలు హరిప్రియ ఏకో ఫ్రెండ్లి ఆక్టివిటీస్ టూ టీచ్ స్టూడెంట్ అను ప్రాజెక్టు నందుఎంపిక కాబడినారు. వీరందరు ఈనెల 19వ తేదిన సీబీఐటీ ఇంజనీరింగ్ కాలెజి ప్రొద్దుటూరు నందు జరిగే జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనకు హాజరు అవుతారని మండల విద్యాశాఖాధికారులు సుబ్బారావు, నాగేశ్వరనాయక్‌లుతెలిపారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు రాజబాబు, శ్రీనివాసులు, నాగకృష్ణప్రసాద్, రవిశంకర్ మరియు ఉపాధ్యాయులు, విధ్యార్థులు పాల్గొన్నారు.



## ఉమ్మడి జడ్‌పి ఛైర్మన్ అమర్‌నాథ్‌రెడ్డికి ఘన స్వాగతం

రైల్వేకోడూరు రూరల్, డిసెంబరు 15 ప్రభాతవార్త
ఉమ్మడి కడపజిల్లా జడ్‌పి ఛైర్మన్ ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి 21వ తిరుమల పాదయాత్రకు ఘనంగా రైల్వేకోడూరుకు చెందిన వైస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజారెడ్డి, ఉపసర్పంచ్ తోట శివసాయిలు రాజంపేటలో ఘనంగా స్వాగతం పలికారు. గత 21 సంవత్సరాలుగా తిరుమల పాదయాత్ర ఏకదాటిగా చేపట్టిన అమరన్న అలుపెరగని వేంకటేశ్వరస్వామి భక్తుడు అని, ఈయన పాదయాత్ర విజయవంతం కావాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హరిక్రిష్ణారెడ్డి, సుబ్రమణ్యంరాజు, గోపి, చంద్రశేఖర్, రాజారెడ్డి, రమణారెడ్డితో పాటు కోడూరుకు చెందిన వైసిపి కార్యకర్తలు పాల్గొన్నారు.



## తెలుగుదేశం పార్టీతోనే రాష్ట్ర అభివృద్ధి
## - రాయచోటి నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే రమేష్‌కుమార్‌రెడ్డి



గాలివీడు, డిసెంబర్ 15(ప్రభాతవార్త): తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉన్నపుడు రాష్ట్రం అభివృద్ధి చెందిందని తిరిగి అధికారంలోకి వస్తే మరెంతో అభివృద్ధి చెందుతుందని రాయచోటి నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే రమేష్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఆన తూముకుంట పంచాయతీలో పర్యటించారు. ఈ సందర్భంగా రమేష్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రం అభివృద్ధిలో చాలా వెనుకబడి ఉన్నదని దీనికంతటికి కారణం వైసీపీ ప్రభుత్వం అవలంభించే విధానాలేనని దుయ్యబట్టారు. రాష్ట్రంలో అవినీతి, అక్రమాలు పెరిగిపోయాయని, ప్రభుత్వాన్ని ప్రశ్నించే వారిపై అక్రమ కేసులు పెడుతున్నారని విమర్శించారు. ఈ ప్రభుత్వంలో అన్ని వర్గాల వారు అన్యాయానికి గురవుతున్నారని తెలిపారు. తెలుగుదేశం పార్టీ హయాంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల సంక్షేమం కోసం వారి అబివృద్ధి కోసం ఎన్నో పథకాలను ప్రవేశపెట్టి అమలు చేశామని కానీ ప్రస్తుతం ఉన్న వైసీపీ ప్రభుత్వం వాటన్నిటినీ రద్దు చేసిందన్నారు. ఈ ప్రభుత్వం ఒక పక్క విద్యుత్ చార్జీలను పెంచుతూ మరో పక్క నిత్యావసరాలు ధరలను పెంచడంతో సాదారణ ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాజంపేట పార్లమెంటరీ ఉపాధ్యక్షులు మందపాటి రవీంద్రబాబు, సర్పంచులు పార్థసారథిరెడ్డి,రవికుమార్,మాజీమార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు లక్ష్మయ్య, మాజీ సర్పంచులు భద్రప్ప నాయుడు, మాజీ ఎంపీటీసీ శేషారెడ్డి, టీడీపీ నాయకులు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## సేవాగుణం అందరూ అలవరచుకోవాలి
## - మండల వైకాపా కన్వీనర్, వైస్ ఎంపీపీ మిట్టపల్లి యదుభూషణ్‌రెడ్డి

గాలివీడు, డిసెంబర్ 15(ప్రభాతవార్త):
సేవాగుణం ప్రతి ఒక్కరూ కలిగి ఉండాలని వైకాపా మండల కన్వీనర్, వైస్ ఎంపీపీ యదుభూషణ్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రం నుండి శబరిమలకు వెళ్తున్న అయ్యప్ప స్వాముల బృందానికి అమీన్ మెడికల్ స్టోర్ యాజమాన్యం ఆధ్వర్యంలో ఉచితంగా మెడికల్ కిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్ర మంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న యదుభూషణ్‌రెడ్డి మాట్లాడుతూ పరమత సహనం, సమాజం పట్ల సేవాగుణం కలిగి ఉండటం మంచిదని అమీన్ మెడికల్స్ వారు చేయు సేవా కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమైనవని శబరిమలకు వెళ్తున్న స్వాములు అందరూ జాగ్రత్తగా వెళ్లి దర్శనం చేసుకొని క్షేమంగా ఇంటికి రావాలని కోరుకుంటున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో అమీన్, జయరాం, రమణ, ఉపేంద్ర, అయ్యప్ప స్వాములు తదితరులు పాల్గొన్నారు.




## కలిసికట్టుగా టీడీపీ అభ్యర్థి గెలుపునకు కృషి చేస్తాం

గాలివీడు, డిసెంబర్ 15(ప్రభాతవార్త):
రాబోవు సాధారణ అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి గెలుపునకు అందరం కలిసికట్టుగా కృషి చేస్తామని రాజంపేట పార్లమెంటరీ టీడీపీ నేత సుగవాసి సుబ్రమణ్యం, రాయచోటి నియోజకవర్గ టీడీపీ నేత మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డిలు పేర్కొన్నారు.శుక్రవారంమండలంలోని తూముకుంట పంచాయతీలో రెడ్డివారిపల్లెలో జరిగిన ఓ వివాహ కార్యక్రమానికి హాజరై మాట్లాడారు. త్వరలో జరగబోయే సాధారణ ఎన్నికలలో చంద్రబాబును ముఖ్యమంత్రిగా చేయడానికి తమ వంతు కృషి చేస్తామన్నారు. టీడీపీ అధిష్టానం రాయచోటి అసెంబ్లీకి కానీ, రాజంపేట పార్లమెంట్ స్థానానికి కాని ఎవరికి టికెట్ ఇచ్చినా తాముకలిసి అభ్యర్థుల విజయానికి దోహదపడతామన్నారు. ప్రస్తుతం వైసీపీ ప్రభుత్వంలో అన్ని వర్గాల వారికి అన్యాయం జరుగుతున్నదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే గడికోట ద్వారకనాథరెడ్డి, టీడీపీ నాయకులు కదిరెడ్డినాయుడు, రామమోహన్‌నాయుడు, ప్రభాకర్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.



## బాబు ష్యూరిటి భవిశ్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో వరద

ప్రొద్దుటూరు, డిశెంబర్ 15, ప్రభాతవార్త: ప్రొద్దుటూరు మండలం గోపవరం పంచాయతీలోని ఇందిరానగర్ మరియు రాజీవ్ నగర్ ప్రాంతాలలో శుక్రవారం నిర్వహించిన బాబు ష్యూరిటి భవిశ్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలోమాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి పాల్గొన్నారు.ఈ కార్యక్రమం లో మాజీ ఎమ్మెల్సీ బచ్చలపుల్లయ్య,మాజీ పట్టణ తేదేపా అధ్యక్షుడు ఘంటసాల వెంకటేశ్వర్లు, యువనాయకులు బచ్చల ప్రతాప్, లక్ష్మన్, ధనియాల ఈశ్వర్‌రెడ్డి, ధనియాల రాఘవరెడ్డి, జీసి పుల్లయ్య, రమణ, అంజి, శ్రీనివాస్ ఆచారి, నాగరాజు, దానియేలు,స్థానిక నాయకులు ఓబులేసు, వినాయక్, నరసింహులు, మహమ్మద్ అలీ, అనిల్, సంధాని, ఇసాక్, జహీరుల్లా, రఫి, లక్ష్మి నారాయణ, లతీఫ్ తదితరులు పాల్గొన్నారు.



## దూదేకుల సంఘం ఆధ్వర్యంలో
# పేస్మామ్, మౌజామ్‌లకు సన్మానం



ప్రొద్దుటూరు, డిశెంబర్ 15, ప్రభాతవార్త: ప్రొద్దుటూరులోని ఆంధ్రకేసరి రోడ్డులోని దూదేకుల మసీదు కమిటీ అధ్యక్షులు సి.నాగూరు, రాష్ట్ర దూదేకుల సంఘం గౌరవ సలహాదారులు పగిడాల ఓబు లేసు, రాష్ట్రఉపాధ్యక్షులు పగిడాల దస్తగిరి ఆధ్వర్యంలో పేస్మామ్, మౌజామ్‌లకు శుక్రవారం ఘనంగా సన్మానించారు. జుమ్మా నమాజ్ పురస్కరించుకొని దూదేకుల మరియు ముస్లిం సోదరులు కలిసి విందు ఏర్పాటుచేసి పేస్మామ్, మౌజామ్ మరియు సిబ్బందికి బియ్యం పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు రిటైర్డ్ ఎస్ఐ ఖాదరయ్య, జిల్లా ప్రయార కార్యదర్శి ఆర్,బాబు, సంఘ యువనాయకులు కందుకూరి రఫీ, పగడాల కిరణ్, జూటూరుదస్తగిరి, పగిడాల మౌళాలి, కమాల్‌బాష, నడింపల్లె బాదుల్లా, వాటర్‌ప్లాంట్ సుభాన్, అల్యూమినియం దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

## తిరుమలకు గోవింద మాల భక్తుల పాదయాత్ర

ప్రొద్దుటూరు, డిశెంబర్ 15, ప్రభాతవార్త: ప్రొద్దుటూరు పట్టణంలోని సుమారు 40మంది గోవింద మాల భక్తులు శుక్రవారం స్థానిక బొల్లవరంలో వెలసిన వెంకటేశ్వర స్వామి దేవాలయం నుండి తిరుమలకు పాదయాత్రప్రారంభించారు. ఈనెల 15న ప్రారంభించిన పాదయాత్ర 21న తిరుమలకు చేరుకొని 23న వెంకటేశ్వర స్వామి దర్శనం చేసుకుంటామని గోవిందమాల భక్తులు తెలిపారు.40రోజుల దీక్షను కొనసాగించి తిరుమలలో స్వామి సన్నిధిలోదీక్షలు ముగిస్తారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ పివి రమణయ్య, వెంకటేశ్వరస్వామి దేవాలయం ఛైర్మెన్ గోనా ప్రభాకర్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, ట్రాన్స్‌పోర్ట్ నాయుడు, సత్యం, రామకృష్ణారెడ్డి, వెంకటరామిరెడ్డి, చరణ్ తదితరులు పాల్గొన్నారు.



## 'నిత్యానందరెడ్డికి అడుగడుగునా సంఘీభావం

కడప వైద్యవిభాగం, డిసెంబరు 15, ప్రభాతవార్త: కడప నగర డిప్యూటీ మేయర్ బండి నిత్యానందరెడ్డి తలపెట్టిన గోవిందస్వామి మాల తిరుమల పాదయాత్రలో అడుగడుగునా నాయకులు, ప్రజలు సంఘీభావం తెలిపారు.ఈ పాదయాత్ర నగరంలోని మహవీర్ సర్కిల్ సుబ్రహ్మణ్యస్వామి ఆలయం నుంచి ప్రారంభించారు. ఈ సందర్భంగా నిత్యానందరెడ్డి మాట్లాడుతూ ఆ ఏడుకొండల వెంకటేశ్వర స్వామి ఆశీర్వాదాలు రాష్ట్ర ప్రజలందరికీ ఉండాలని అలాగే రాష్ట్ర సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రజలందరికీ మరింత మంచి పరిపాలన అందించాలని ఆ శక్తిని కూడా ప్రసాదించాలని ఆయన కోరారు. కడప నుంచి వందలాది మంది భక్తులు ఈ పాదయాత్రలో పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమానికి కమలాపురం ఎమ్మెల్యే రవిరెడ్డి, ఎమ్మెల్సీ రమేష్ యాదవ్, నగర మేయర్ సురేష్‌బాబు, ఏపీఎస్ ఆర్టీసీ ఛైర్మన్ మల్లికార్జునరెడ్డి, సోషల్ వెల్ఫేర్ బోర్డు ఛైర్మన్ పులి సునీల్‌కుమార్, గుమ్మా రాజేంద్రనాథ్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, శాంతమ్మ, కార్పొరేటర్లు రామలక్ష్మణరెడ్డి, కిరణ్, గౌస్‌బాషా, చాక్లెట్ షంషీర్, సుభాన్ బాషా, ఇసుకపల్లె చైతన్య, నాయకులు సంఘీభావం తెలిపి అనంతరం వారు మాట్లాడుతూ నిత్యానందరెడ్డి ప్రతి సంవత్సరం ఎంతో భక్తిశ్రద్ధలతో గోవిందస్వామి మాలను ధరించి భక్తిశ్రద్ధలతో తిరుమలకు పాదయాత్రతో వేలాది మంది భక్తులు వెళ్తారని వారు తెలిపారు.



## కలికిరి మండలంలో తెరచుకున్న అంగన్‌వాడీ కేంద్రాలు

కలికిరి, డిసెంబరు 15, ప్రభాతవార్త: కలికిరి మండలంలో ఎట్టకేలకు శుక్రవారం అంగన్‌వాడీ కేంద్రాలు తెరుచుకున్నాయి. గత కొద్ది రోజులుగా అంగన్‌వాడీ కార్యకర్తలు, హెల్పర్లు తమ డిమాండ్లు పరిష్కరించాలని నిరసన కార్యక్రమాలు సమ్మెలు నిర్వహిస్తుండడంతో గత కొద్ది రోజులుగా అంగన్‌వాడీ కేంద్రాలు మూతపడ్డాయి. దీన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాలు తెరిపించాలని ఆ బాధ్యతలను మండల స్థాయి ఎంపీడీవోలకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. దీంతో ఎంపీడీవో గంగయ్య తన పంచాయతీలో ఉన్న సచివాలయ సిబ్బందికి డ్యూటీలు వేసి మండలంలో ఉన్న అన్ని అంగన్‌వాడీ సెంటర్లను సచివాలయ సిబ్బందితో తెరిపించారు. కార్యదర్శులు, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు, మహిళా పోలీసులు, వీఆర్వోలు శుక్రవారం ఉదయం అంగన్‌వాడీ కేంద్రాలకు చేరుకొని సెంటర్లు తెరిపించి విధులు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఎంపీడీవో గంగయ్య పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు ప్రత్యేక దృష్టి సారించి తమ సచివాలయ సిబ్బంది పకడ్బందీగా విధులకు హాజరయ్యే విధంగా చర్యలు తీసుకోవడంతో అంగన్‌వాడీ కేంద్రాలు తెరుచుకున్నాయి. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

## మంచినీటి సమస్యలపై ప్రత్యేక దృష్టి- సర్పంచ్ ఎ.రెడ్డిరామ్



కలికిరి, డిసెంబరు 15, ప్రభాతవార్త: మండలంలోని మర్రికుంటపల్లె పంచాయతీలో మంచినీటి సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టి ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకుంటున్నట్లు స్థానిక సర్పంచ్ ఎ.రెడ్డిరామ్ పేర్కొన్నారు. ప్రతినిత్యం ప్రజలకు అందుబా టులో ఉండి పంచాయతీలోని గ్రామాల్లో పర్యటిస్తూ గ్రామాల్లో ఏయే సమస్యలున్నాయని గుర్తిస్తూ ఆ సమస్యలను మండల స్థాయి అధికారులకు సంబంధిత శాఖాధికారుల దృష్టికి తీసుకెళ్లి వారి సహకారంతో సమస్యలు పరిష్కరిస్తున్నట్లు సర్పంచ్ తెలిపారు. ఇప్పటికే జేజేఎం నిధులతో మంచినీటి సమస్యలున్న గ్రామాల్లో రక్షిత మంచినీటి బోర్లు వేయించి మోటారు అమర్చి సమస్యలు పరిష్కరించారు. అలాగే గ్రామాల్లో పారిశుద్ధ్య చర్యలు చేపట్టడం, విద్యుత్తు దీపాలు మరమ్మతుకు గురైతే సరిచేయడం జరుగుతోందన్నారు. ఇవన్నీ మండల స్థాయి అధికారులు,ప్రజాప్రతినిధుల సహకారంతోనే ప్రజల సమస్యలు పరిష్కరిస్తున్నట్లు సర్పంచ్ తెలిపారు.

### ఉపాధి పనులు పరిశీలించిన సామాజిక తనిఖీ బృందం అధికారులు

కలికిరి, డిసెంబరు 15, ప్రభాతవార్త: మండలంలోని మర్రికుంటపల్లె పంచాయతీలో ఉపాధి హామీ పథకం ద్వారా జరిగిన పనులను శుక్రవారం సామాజిక తనిఖీ బృందం డీఆర్పీ బొమ్మప్ప పరిశీలించారు. గ్రామంలో పర్యటిస్తూ పనుల వద్దకు వెళ్లి పనులు తనిఖీ చేశారు. ఈ పనులకు సంబంధించి గ్రామ సభలో ప్రజా ప్రతినిధులు, ఉపాధి కూలీల సమీపంలో వివరించడం జరుగుతుందని అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ పథకం టెక్నికల్ అసిస్టెంట్లు సాయిప్రతాప్, మనోహర్, ఫీల్డ్ అసిస్టెంట్లు గాలేటి గిరిబాబు తదితరులు పాల్గొన్నారు.



## త్యాగధనులు అమరజీవి పొట్టిశ్రీరాములు

రైల్వేకోడూరు రూరల్, డిసెంబరు 15 ప్రభాతవార్త
అమరజీవి పొట్టిశ్రీరాములు త్యాగధనులని వైఎస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజారెడ్డి అన్నారు. శుక్రవారం రైల్వేకోడూరు పట్టణంలోని ప్రధాన రహదారి వద్ద ఉన్న పొట్టిశ్రీరాములు విగ్రహానికి ఘనంగా పూలమాలలతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా వైసిపికి చెందిన ప్రముఖులు గునిశెట్టి రమేష్, తలపాటి శ్రీధర్, కలువ మురళి, రమేష్, వైఎస్ కరిముల్లా, సాయి, పెడబల్లె శరత్‌బాబు, సిహెచ్ హరినాథ్ తదితరులు పొట్టిశ్రీరాములు విగ్రహానికి పూలమాలలతో ఆయన వర్ధంతిని ఘనంగా నిర్వహించారు.బిజెపి నేతల ఆధ్వర్యంలో...రైల్వేకోడూరు బిజెపి నాయకులు వాకచర్ల సుబ్బారావు, తోట శ్రీనివాసులు, జయప్రకాష్‌వర్మ, లక్ష్మీకుమార్ తదితరుల ఆధ్వర్యంలో అమరజీవి పొట్టిశ్రీరాములుకు ఘననివాళి అర్పించారు.



## రేపే ఎస్‌టియు రీజనల్ సమావేశం

పుల్లంపేట, డిసెంబరు 15 ప్రభాతవార్త పుల్లంపేట మండలంలో రేపు ఆదివారం రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం రీజనల్ సమావేశం నిర్వహించడం జరుగుతుందని ఆ సంఘం జిల్లా నాయకులు బుదారపు నరేంద్రనాథ్ ఒక ప్రకటనలో తెలిపారు. పుల్లంపేటశాఖ ఆధ్వర్యంలో పుల్లంపేట, రాజంపేట, నందలూరు, పెనగలూరు మండలాల రీజనల్ సమావేశం మండలంలోని పుత్తనవారిపల్లె వద్ద కెఎన్‌ఆర్ గార్డెన్స్‌లో ఉదయం 10 గంటలకు నిర్వహించనున్నట్లు ఆయన పేర్కొన్నారు.

## అంగన్‌వాడీలకు జనసేన నాయకుల మద్దతు

తంబళ్లపల్లె, డిసెంబరు 15, ప్రభాతవార్త:
తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని అంగన్‌వాడీలు మూడు రోజులుగా చేపట్టిన నిరవధిక సమ్మెకు స్థానిక జనసేన నాయకులు మద్దతు పలికారు. శుక్రవారం ఐసీడీఎస్ కార్యాలయం ఎదుట నిరసన తెలుపుతున్న అంగన్‌వాడీ కార్యకర్తలకు జనసేన మండల నాయకుడు ఎద్దుల నరసింహులు సంఘీభావం తెలిపి చాలీ చాలని జీతాలతో తల్లి బిడ్డల సంక్షేమం కోసం పనిచేస్తున్న అంగన్‌వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు గ్రాడ్యుటి చెల్లించాలని, రిటైర్‌మెంట్ బెనిఫిట్ రూ.5లక్షలతో పాటు సర్వీసులో చనిపోయిన అంగన్‌వాడీ కార్యకర్తల కుటుంబానికి ఉద్యోగం ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం అంగన్‌వాడీలు ఐసీడీఎస్ కార్యాలయం నుంచి తంబళ్లపల్లె పురవీధుల్లో ఊరేగింపుగా తహసీల్దారు, ఎంపీడీవో కార్యాలయాలలో ఎంపీడీవో సురేంద్రనాథ్‌లకు తమ డిమాండ్ల వినతి పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు మనోహర్, సురేష్, గిరి, అంగన్‌వాడీలు పాల్గొన్నారు.



## తాళాలు తొలగించి తెరిచిన అంగన్‌వాడీ కేంద్రాలు



తంబళ్లపల్లె, డిసెంబరు 15, ప్రభాతవార్త:
తమ సమస్యల సాధనలో భాగంగా రాష్ట్రంలో అంగన్‌వాడీలు నిరవదిక సమ్మెలో కొనసాగుతున్నారు. ఈ విషయమై అంగన్‌వాడీ కేంద్రాలు మూతపడడంతో అంగన్‌వాడీ కేంద్రాలలోని మాతా శిశువులకు పౌష్టికాహారం అందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వ ఆదేశాల మేరకు స్థానిక అధికారులు శుక్రవారం అంగన్‌వాడీ కేంద్రాలపై విజృంభించి తాళాలు తొలగించి మాతా శిశువులకు పౌష్టికాహారం స్థానికంగా గల పాఠశాలల కుక్కింగ్ కమిటీల ద్వారా పంపిణీ చేశారు. మండలంలో ఉదయం నుంచి సచివాలయాల పరిధిలో కార్యదర్శులు, రెవెన్యూ అధికారులు, సచివాలయ సిబ్బంది, మహిళా పోలీసులు, వీఆర్ఏలు పలు అంగన్‌వాడీ కేంద్రాలలో తాళాలు తొలగించి పౌష్టికాహారం అందించడానికి చేసిన ప్రయత్నాలు సఫలం కాలేదు. ఈ కార్యక్రమాల నిర్వహణకు ఎంపీడీవోతో పాటు సంబంధిత కార్యదర్శులు, వీఆర్వోలు, మహిళా పోలీసులు, వీఆర్ఏలు తదితరులు పాల్గొన్నారు.

## అయోధ్య రాముని అక్షింతలు ప్రతి ఇంటికి చేర్చాలి
## - వీహెచ్‌పీ అధ్యక్షులు ఆంజనేయరెడ్డి

రామాపురం, డిసెంబరు 15, ప్రభాతవార్త:
అయోధ్య రామాలయం నుంచి వచ్చిన అక్షింతలు రాముని పటం, కరపత్రాలను ప్రతి ఇంటికి చేర్చాలని వీహెచ్‌పీ అధ్యక్షులు ఎస్ఆర్ ఆంజనేయరెడ్డి అన్నారు. మండల కేంద్రమైన రామాపురంలో శ్రీ హరిహర ఆలయం నుంచి శుక్రవారం వీహెచ్‌పీ ఆధ్వర్యంలో పురవీధుల గుండా శ్రీరామ తీర్థ క్షేత్ర ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో 13 గ్రామ పంచాయతీలకు చేర్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా లక్కిరెడ్డిపల్లె మార్కెట్ కమిటీ ఛైర్మన్ కర్ణపు విశ్వనాథరెడ్డి, మాజీ ఎంపీపీ జనార్దన్‌రెడ్డి, స్థానిక సర్పంచ్ నాగభూషణ్‌రెడ్డి, సింగల్ విండో అధ్యక్షులు పెద్దిరెడ్డి ఆదినారాయణరెడ్డి, గౌరాధ్యక్షులు చిన్నరెడ్డి, ఉపాధ్యక్షులు దామోదర్ నాయుడు, అన్నమయ్య జిల్లా బజరంగదల్ సంయుక్త వీరారెడ్డిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆంజనేయరెడ్డి మాట్లాడుతూ అయోధ్య నుంచి వచ్చిన అక్షింతలను 13 గ్రామాలలోనూ ప్రతి ఇంటికి అక్షింతలు చేర్చడం జరిగిందని వీటిని జనవరి 1 నుంచి మొదలై జనవరి 12 వరకు ఈ కార్యక్రమం గ్రామాలలో పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వీహెచ్‌పీ సభ్యులు దామోదర్ నాయుడు, భాస్కర్‌రెడ్డి, సీతారామయ్య, కళాకారులు ఆచారి, మండలంలోని ప్రముఖులు పాల్గొన్నారు.



## 26 వరకు గ్రామ సచివాలయ పరిధిలో ఆడుదాం
## ఆంధ్ర క్రీడలకు దరఖాస్తు చేసుకోండి- ఎంపీడీవో

రామాపురం, డిసెంబరు 15, ప్రభాతవార్త: ఆడుదాం ఆంధ్ర క్రీడలకు ఈనెల 26 వరకు యువతీ యువకులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీవో హైదర్‌వల్లీ తెలిపారు. ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈనెల 15తేదీ నుంచి గ్రామ సచివాలయాలలో జరగాల్సిన క్రీడలు ఈనెల 26 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకునేందుకు ప్రభుత్వం గడువు పెంచిందని ఆయన అన్నారు. ఇప్పటి వరకు 4561 మంది క్రీడలకు దరఖాస్తు చేసుకున్నారని ఆటలు చూడడానికి 1418 మంది ఆన్‌లైన్ చేసుకున్నారని తెలిపారు. మండల వ్యాప్తంగా 228 మంది క్రీడాకారులు కావాల్సి ఉండగా ప్రస్తుతం వివిధ రకాల 561 మంది దరఖాస్తు చేసుకున్నారన్నారు. వాలీబాల్, కబడ్డీ, ఖోఖో, బ్యాడ్మింటన్, క్రికెట్ క్రీడలు ఉంటాయన్నారు. అనంతరం మండల స్థాయిలో క్రీడలు నిర్వహిస్తారన్నారు. అనంతరం నియోజకవర్గ స్థాయిలో ఉంటాయని పేర్కొన్నారు. క్రీడలకు ఆసక్తి కలిగిన యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.



## ట్రైనింగ్ ఆఫ్ ట్రైనర్స్ అవార్డు అందుకున్న భార్గవాచారి

రామాపురం, డిసెంబరు 15, ప్రభాతవార్త: అరబిందో అత్యవసర మెడికల్ సర్వీసెస్ 108 సౌజన్యంతో సాంకేతిక భాగస్వామ్యులు లండన్ వైద్య బృందంచే హైదరాబాదులో జరిగిన శిక్షణా శిబిరంలో అన్నమయ్య జిల్లా రామాపురం మండలం ఎర్రంరెడ్డిగారిపల్లెకు చెందిన టి.భార్గవాచారి పాల్గొన్నారు. ఈ శిక్షణలో మాతా శిశు సంరక్షణలో సహాయ పడడం వంటి అంశాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో హెడ్ డా.సునీల్ బాబు, పరశురాం, మహిపాల్‌తో పాటు ఏపీ నుంచి 16 మంది జేటీఓలు హాజరయ్యారు. శిక్షణ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా తరపున భార్గవాచారికి ట్రైనింగ్ ఆఫ్ ట్రైనర్ అవార్డును యూకే దేశానికి చెందిన డా.లిసా యూకే ప్రతినిధులు డా.సునీత, డా.లిచ్చేడ్ ఆధ్వర్యంలో అవార్డు అందుకున్నారు. భార్గవాచారి అవార్డు అందుకోవడంతో సహ ఉద్యోగులు ఆయనను అభినందించారు.



## ప్రొద్దుటూరు రైల్వేస్టేషన్ కన్సల్టేటివ్ కమిటి సభ్యులుగా సివి జయలక్ష్మి



ప్రొద్దుటూరు, డిశెంబర్ 15, ప్రభాతవార్త: గుంతకల్ రైల్వే డివిజన్‌లోని ప్రొద్దుటూరు రైల్వేస్టేషన్ కన్సల్టేటివ్ కమిటి సభునయలుగా ప్రొద్దుటూరు పట్టణానికి చెందిన ప్రముఖ న్యాయవాది, రాష్ట్ర మహిళా మోర్చా కోశాధికారిసివి జయలని నియమిస్తూ దక్షిణమధ్య రైల్వే అసిస్టెంట్ కమీషనర్ ఉత్తర్వులు జారీచేశారు. ఈ సందర్భంగా సివి జయలక్ష్మి మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన కేంద్ర మంత్రి వర్యులు అశ్వినీ వైష్ణవ్‌కు, బీజేపీరాష్ట్ర నాయకులకు మరియు స్థానిక నాయకులకు ఆమె ధన్యవాదాలు తెలిపారు. ప్రొద్దుటూరు రైల్వేస్టేషన్ అభివృద్ధికి కృషి చేస్తానని,ప్రయానికులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా మౌళిక వసతులు ఏర్పాటుచేసేలా రైల్వే అధికారుల దృష్టికి తీసుకువెల్తానని ఆమె హామీ ఇచ్చారు.

## 4వ రోజున నిరాహారదీక్ష చేపట్టిన అంగన్వాడీలు

రైల్వేకోడూరు రూరల్
, డిసెంబరు 15 ప్రభాతవార్త
రైల్వేకోడూరు పట్టణంలోని ఐసిడిఎస్ కార్యాలయం వద్ద 4వ రోజున అంగన్వాడి కార్యకర్తలు నిరాహారదీక్షను కొనసాగించారు. ఈ సందర్భంగా తమ డిమాండ్‌పరిష్కరించేంతవరకునిరాహారదీక్ష కొనసాగి స్తామని రమాదేవి, శ్రీలక్ష్మీ, సరోజా తదితరులు పేర్కొన్నారు.



## టిడిపి నాయకుని తండ్రి మృతి

కురబలకోట, డిసెంబర్ 15 ప్రభాతవార్త :
తంబళ్ళపల్లె నియోజకవర్గం పెద్దతిప్పసముద్రం మండలంలోని రంగసముద్రం గ్రామం ఇసనగిరివారిపల్లెకు చెందిన టిడిపి నాయకులు లక్ష్మీనరసయ్య తండ్రి నరసింహులు మృతి చెందాడు. ఈయన మృతికి టిడిపి పార్టీ జిల్లా బిసిసెల్ అధ్యక్షులు పి.సురేంద్రయాదవ్ బౌతికాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఈయన వెంట మోహన్‌రెడ్డి, మైసూర్ శ్రీనివాసులు, రాజారెడ్డి, బాలక్రిష్ణారెడ్డి, బొగ్గు భాస్కర్, నరసింహులు, అల్లంపల్లి తదితరులు పాల్గొన్నారు.



## ఉద్యోగులు, కార్మికుల మధ్య చిచ్చు పెట్టకండి
## సీఎం అంగన్‌వాడీలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి



పీలేరు, డిసెంబరు 15 ప్రభాతవార్తః అంగన్‌వాడీ న్యాయమైన సమస్యలు చర్చలు ద్వారా పరిష్కరించకుండా సమ్మెను నీరుగార్చే విధంగా ఉద్యోగులు, కార్మికుల మధ్య సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం అధికార పార్టీ నాయకులు, పోలీసులు, ఎంపీడీఓ, తహశీల్దారు, సచివాలయ కార్యదర్శులు యానిమేటర్సు అంగన్‌వాడీ కేంద్రాల తాళాలు పగులకొడితే చూస్తూ ఊరుకోమని ఉద్యమాల ద్వారా తగిన బుద్ది చెబుతామని అందుకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు వెంకటరామయ్య, సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి టీఎల్ వెంకటేష్, ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి నరసింహులు హెచ్చరించారు. అంగన్‌వాడీ కార్యకర్తలు , హెల్పర్లు చేస్తున్న సమ్మె శుక్రవారం నాలుగోరోజు అంగన్‌వాడీ సంఘాల ఆధ్వర్యంలో సమ్మె చేపట్టారు. ఫోటోరైటప్ః ధర్నా నిర్వహిస్తున్న అంగన్‌వాడీలు, సీపీఎం, సీపీఐ నాయకులు(1)

## దూదేకులకు రాజకీయ అవకాశం కల్పించండి
### దూదేకుల రాష్ట్ర యూత్ ప్రధాన కార్యదర్శి ఫజురుల్లా



పీలేరు, డిసెంబరు 15 ప్రభాతవార్తః పీలేరు ముస్లింల అంతర్భాగమైనటువంటి నూర్‌బాష దూదేకుల ముస్లింలకు చట్టసభల్లో రాజకీయంగా అవకాశం కల్పించాలని రాష్ట్ర నూర్‌బాష యూత్ ప్రధాన కార్యదర్శి ఫజురుల్లా వీడియో ద్వారా మీడియాకు సమాచారం అందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 20లక్షల జనాభా ఉన్నటువంటి నూర్‌బాష సంఘం తరఫున రాష్ట్ర రాజకీయాల్లో ఎమ్మెల్యే, ఎంపీలుగా తమ డిమాండ్లు నెరవేర్చాలని ఎన్నో సంవత్సరాలుగా న్యాయపోరాటం చేస్తున్నా రాజకీయ పార్టీల్లో చలనం రావడం లేదని మాఓట్ బ్యాంకింగ్ వాడుకొంటూ కాలం గడుపుతున్నారన్నారు. 2024 ఎన్నికల్లో అధికారపక్షం, ప్రతిపక్ష పార్టీల్లో ఖచ్చితంగా తమ సామాజిక వర్గానికి న్యాయం చేయాలని ఆయన డిమాండు చేశారు. లేని పక్షంలో 10 వేల జనాభా ఉన్న ప్రతి నియోజకవర్గంలో స్వతంత్ర అభ్యర్థులుగా పోటీ చేస్తామని గెలవకపోయినా ఓడించే సత్తా మావర్గానికి ఉందని ఆయన వీడియో ద్వారా తెలియజేశారు.

## అమరజీవి పొట్టిశ్రీరాములు 71వ వర్ధంతి



కడప వైద్యవిభాగం, డిసెంబరు 15, ప్రభాతవార్త: కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నగర కాంగ్రెస్ అధ్యక్షులు విష్ణుప్రీతంరెడ్డి ఆధ్వర్యంలో శ్రీ పొట్టిశ్రీరాములు వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారతదేశంలోని భాషాప్రయుక్త రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ పోరాటంలో పొట్టి శ్రీరాములు కీలకపాత్ర పోషించారని తెలిపారు. ఆయన చేసిన త్యాగాలు వెలకట్టలేనివని ప్రతి ఒక్క తెలుగు వాడు అమరజీవి పొట్టిశ్రీరాములు త్యాగాలు స్మరించుకోవాలని సూచించారు. అలాగే 73వ సర్దార్ వల్లభాయ్ పటేల్ వర్ధంతి కార్యక్రమాన్ని కూడా నిర్వహించి ఆ మహామనిషి గొప్పదనాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో పీసీసీ రాష్ట్ర కార్యదర్శి చీకటి చార్లెస్, యువజన కాంగ్రెస్ సమాచార హక్కు చట్టం రాష్ట్ర అధ్యక్షులు కోటపాటి లక్ష్మయ్య, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు మధురెడ్డి, రాష్ట్ర మైనార్టీ ఉపాధ్యక్షులు పఠాన్ మహ్మద్ అలీఖాన్, ఓబీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు చిన్న కుళాయప్ప, ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షులు మామిళ్ల బాబు, మానవ హక్కుల జిల్లా అద్యక్షులు శివ, హరిప్రసాద్, ఆనంద్, సూర్యుడు, సుబ్బరామయ్య తదితరులు పాల్గొన్నారు.

### తాళాలు పగలగొట్టి అంగన్‌వాడీ సెంటర్లు తెరిచిన అధికారులు

సంబేపల్లె, డిసెంబరు 15, ప్రభాతవార్త: మండలంలోని దేవపట్ల బొగ్గులవారిపల్లి అంగన్‌వాడీ సెంటర్ల తాళాలు పగలగొట్టి అధికారులు తెరిచారు. అంగన్‌వాడీ సిబ్బంది సమ్మెలో ఉండడంతో ప్రభుత్వం అంగన్‌వాడీ సెంటర్లు బాధ్యతను సచివాలయ సిబ్బందికి అప్పగించింది. అందులో భాగంగా శుక్రవారం దేవపట్ల అంగన్‌వాడీ కేంద్రాన్ని సూపర్‌వైజరు నాగరత్నమ్మ, వీఆర్వో రియాజ్, పంచాయతీ కార్యదర్శి భాస్కరాచారి, సమక్షంలో తాళాలు పగలగొట్టి అందుబాటులోకి తీసుకొచ్చారు. రికార్డులను పరిశీలించి సచివాలయ సిబ్బందికి అప్పగించారు. నుంచి అంగన్‌వాడీ సేవలు అందుబాటులో ఉంటాయని తెలిపారు.

## అంగన్వాడీల ఉసురు తగిలితే గద్దె దిగాల్సిందే : మండలపల్లి

రాయచోటి,డిసెంబర్15, ప్రభాత వార్త :
అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ రాష్ట్రవ్యాప్తంగా సమ్మో పిలుపులో భాగంగా నాలుగవ రోజు అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి పట్టణ కేంద్రంలో జరుగుతున్న నిరవదిక సమ్మెకు రాయచోటి తెలుగుదేశం పార్టీ నాయకులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తమ సంఘీబావాన్ని తెలిపి వైసిపి ప్రభుత్వం పై తనదైన శైలిలో ద్వజమెత్తారు. అనంతరం ధర్నాలో పాల్గోన్న అంగన్వాడీ అంగన్వాడీలకు ఆయాలకు దాదాపు 800 మందికి అన్నదాన కార్యక్రమమం నిర్వహించి స్వయంగా అందరికీ ఆయనే వడ్డించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ అధికారంలోనికి వచ్చేందుకు ఎడాపెడా హామీలిచ్చి నేడు అధికారం ముగుస్తున్నా నేటికీ అంగన్వాడీ అక్కచెల్లెమ్మలకు తెలంగాణ కన్నా అదరంగా వేతనాలు పెంచుతానన్న ముఖ్యమంత్రి హామీ నీటిమీద వ్రాతలుగా మిగిలిందని అంగన్వాడీ వర్కర్లు, వెల్పేర్లు, మినీ వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, కనీస వేతనం ఇరవై ఆరు వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు రమణా రెడ్డి , నాగార్జున రెడ్డి, షాహుల్, ఉమేష్, షరీఫ్, మహబుబ్ బాషా, ఆంజనేయులు రెడ్డి, శేఖర్ రెడ్డి, పలువురు అంగన్వాడీ నాయకులు పాల్గొన్నారు.

### తుఫాన్ వల్ల పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి..
## ..మైదుకూరు నియోజకవర్గ ఇన్చార్జి సుధాకర్ యాదవ్

మండలంలోని నాగపట్నం తదితర ప్రాంతాలలో మిచౌంగ్ తుఫాన్ వల్ల దెబ్బతిన్న వరి పంటలను శుక్రవారం నాడు మైదుకూరు టీడీపీ నియోజకవర్గ ఇన్చార్జి సుధాకర్ యాదవ్ పరిశీలించారు.ఈ సందర్భంగా సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ మిచౌంగ్ తుఫాన్ రైతులకు మిగిల్చిన నష్టం అంతా ఇంతా కాదని అకాల వర్షాల కారణంగా పెద్ద మొత్తంలో పంటలు దెబ్బతినగా అన్నదాతలకు పెట్టుబడి కూడా మిగలని పరిస్థితి సెలకొందనీ గతేడాది కురిసిన వర్షాలకు పంటలు దేబ్బతినగా ఆశించిన దిగుబడి.లాభాలు రాలేదు ఈసారైనా లాభాలు వస్తాయన్న ఆశతో రైతులు అప్పు తెచ్చి మరీ పెట్టుబడి పెట్టారుకాని ప్రకృతి కన్నెర్ర చేసిందిని వరి ఇతర పంటలకు తక్షనమే ప్రభుత్వం ఆదుకోవాలని క్షేత్రస్థాయిలో అధికారులు పరిశీలించి,పార్టీలను చూడకుండా ప్రతి రైతును ఆదుకోవాలని సుధాకర్ యాదవ్ కోరారు.ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షులు లక్ష్మీరెడ్డి,బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి తుట్టే రామయాదవ్,సందుల నాగశివారెడ్డి,నంద్యాల సుబ్బయ్య,కొంగాని వేంకట సుబ్బయ్య,దాసరి రవి ప్రసాద్,ప్రతాప్ రెడ్డి,హరినాథ్ రెడ్డి,తెదేపా నాయకులు,రైతులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## రక్తహినత అవగాహణ సధస్సు

మైదుకూరు డిశంబరు 15,ప్రభాత వార్త :
మైదుకూరు ప్రభుత్వ డీగ్రి కళాశాల నందు ప్రిన్సిపాల్ పి.నారాయణరెడ్డి ఆధ్వర్యంలో రక్తహినత పైన అవగాహనసదస్సు నిర్వహించారు,ఈ సదసు కు మైదుకూరు ప్రాధమిక ఆరోగ్య కేంద్రం నుండి డాక్టరు శ్రీలలీత,డాక్టరుజోష్నారెడ్డి ,డాక్టరు రీన సింధూర,ఐసిడిఏస్ కో ఆర్డినేటర్ డాక్టరు క్రిష్ణారెడ్డి నిర్వహించారు,ప్రిన్సిపాల్ మాట్లాడుతూ లక్ష్యసాధనలో చక్కటి ఆరోగ్యం చాల ముఖ్యమని ప్రతి ఒక్కరు ఆరోగ్యం పట్ల అవగాహన కలిగి ఉండాలని పేర్కోన్నారుఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సుభాన్ సాహెబ్,అర్ఆర్సి కోఆర్డినేటర్ అయ్యవారురెడ్డి,జంతుశాస్ర అధ్యాపకులు సి.నరసింహారావు తదితర ఉపాధ్యాయులు ఉపాధ్యాయనేతర సిబ్బంది పాల్గోన్నారు.

## . సమాజంలో మార్పు తేవడమే లక్ష్యం

రాయచోటి,డిసెంబర్15, ప్రభాత వార్త :
అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం నాడు కెరియర్ గైడెన్స్ మరియు సివిల్స్ పరీక్షల్లో సన్నద్దత అంశంపై అవగాహన కార్యక్రమము నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అఖిల భారత సర్వీసుల విజేత సియస్‌బిఎఎస్ అకాడమీ ఫౌండర్ మల్లవరపు బాలలత హాజరయ్యారు. వీరికి కళాశాల యాజమాన్యం విద్యార్థులు ఘనస్వాగతం పలికారు. శ్రీ సాయి విద్యా సంస్థల కరస్పాండెంట్ కెపివి సుబ్బయ్య, ఇతర ఉపాధ్యాయులతో కలసి జ్యోతి ప్రజ్వలన చేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. పోటీ పరీక్షల్లో విజయం సాధించాలంటే మానసిక ధైర్యాన్ని కోల్పోకుండా భయం వీడి సిద్దపడాలని తెలిపారు. యువత దృడ సంకల్పంతో లక్ష్యాన్ని నిర్దేశించుకొని అసాధారణ విజయాలను అందుకోవాలని అభిలాషించారు. అనంతరం విద్యార్థులకు అన్నదానం కల్పించారు. ఈ కార్యక్రమంమలో టివి నరసింహం, ప్రిన్సిపాల్ బాలాజీ, విఆర్ విద్యాసంస్థల ఛైర్మెన్ వెంకట్రామిరెడ్డి, నరశింహారెడ్డి, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.




## ప్రతీ అర్జీని పరిశీలించి పరిష్కరిస్తాం- జేసీ ఫర్హాన్ అహ్మద్‌ఖాన్



సంబేపల్లె, డిసెంబరు 15, ప్రభాతవార్త: జగనన్నకు చెబుదాం కార్యక్రమం ద్వారా వచ్చిన ప్రతీ అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి సమస్య పరిష్కరిస్తామని జాయింట్ కలెక్టర్ ఫర్హాన్ అహ్మద్‌ఖాన్ తెలిపారు. శుక్రవారం సంబేపల్లె మండల పరిషత్ కార్యాలయంలో జేసీ అధ్యక్షతన జగనన్నకు చెబుదాం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాయచోటి ఆర్డీవో రంగస్వా మి, వి.మద్దిలేటి, తహసీల్దారు మహేశ్వరి బాయ్, ఎంపీపీ నాగశ్రీలక్ష్మీ, ఎంపీడీవో నరసింహం, వివిధ శాఖల జిల్లా అధికారులు, మండల అధికారులు, సచివాలయ సిబ్బంది, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ ఎమ్మెల్సీ సాబ్జీ మరణం ఉపాధ్యాయులకు తీరని లోటు



పీలేరు, డిసెంబరు 15 ప్రభాతవార్తః ఉపాధ్యాయ ఎమ్మెల్సీ సాబ్జీ మరణం యూటీఎఫ్ కు తీరని లోటు మిగిల్చిందని యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సదాశివరెడ్డి తెలిపారు. శుక్రవారం ఆకవీడు దగ్గర జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఉభయగోదావరి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ షేక్‌సాబ్జీ మరణించడం హృదయాన్ని కలచివేసే సంఘటన అని రాష్ట్ర యూటీఎఫ్ కార్యదర్శి సదాశివరెడ్డి అన్నారు.

## భోగస్ ఓటర్ల నమోదుపై తహశీల్దారుకు ఫిర్యాదు

గుర్రంకొండ, డిసెంబరు 15 ప్రభాతవార్తః మండలంలోని అన్ని గ్రామాలలో భోగస్‌ఓటర్ల నమోదు చేయించారని శుక్రవారం తహశీల్దారు ఖాజాబీకి వినతిపత్రంను తెదేపా నాయకులు ఫిర్యాదులు చేయడం జరిగింది. ఈకార్యక్రమంలో మండల తెదేపా అధ్యక్షులు నాయుని జగదీష్‌కుమార్ ఆధ్వర్యంలో జరిగింది. ఈకార్యక్రమంలో నాయకులు క్లస్టర్ ఇన్‌చార్జి మురళీకష్ణ, యూనిట్ ఇన్‌చార్జి అశోక్‌కుమార్, నాయకులు దద్దాలహరిప్రసాద్‌నాయుడు, క్రాంతికుమార్, రామకష్ణ, ఎజాజ్‌అహ్మద్, నౌషాద్ అహ్మద్, బయ్యారెడ్డి, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పొట్టి శ్రీరాములు , సర్దార్ వల్లభాయ్ పటేల్ వర్ధంతి

కలకడ, డిసెంబరు 15ప్రభాతవార్తః స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో పొట్టి శ్రీరాములు, ఆంధ్ర రాష్ట్ర సాధనకు అమర నిరాహార దీక్ష చేసి ప్రాణాలు కోల్పోయిన మహనీయులు, తన ప్రాణ త్యాగంతో ప్రత్యేక తెలుగు రాష్ట్రం ఏర్పడేలా కషిచేశారని కొనియాడారు. ఈసందర్భంగా పొట్టి శ్రీరాములు సర్దార్ వల్లభాయ్ పటేల్ ని స్మరించుకుంటూ వారికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.

## గ్రామీణ తపాల ఉద్యోగుల నిరవధిక సమ్మె నాలుగవ రోజు,



మైదుకూరు రూరల్,డిసెంబర్ 15,ప్రభాతవార్త:
గ్రామీణ తపాల ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం గత నాటుగు రోజులుగా నిరవధిక సమ్మెలో డిమాండ్లు తెలియజేస్తూ..1.ప్రతి గ్రామీణ డక్ సేవక్ లకు ఎనిమిది గంటల పని కల్పించాలి.2.సివిల్ సర్వెంట్ హోదా వెంటనే ఇవ్వాలి.3.టార్గెట్ పేరుతో గ్రామీణ డక్ సేవకులను వేధించడం ఆపాలి.4.గ్రామీణ డక్ సేవకులకు 180 లీవ్స్ దాచుకునే విధానం కల్పించాలి.5.గ్రూప్ ఇన్సూరెన్స్ ఐదు లక్షలకు పెంచాలి.6.ఇన్సెంటివ్ పద్ధతి వెంటనే రద్దు చేయాలి.7.ఇన్సెంటివ్ పని వర్క్ లోడ్ లోకి కలపాలని.తపాలా ఉద్యోగులు ఎదుర్కొంటున్న పై సమస్యల పరిష్కరించాలని నాలుగవ రోజు సమ్మెలోతపాల శాఖ మొండి వైఖరి నశించాల.కేంద్ర ప్రభుత్వం మొండి వైఖరి నశించాలని కమలేష్ చంద్ర కమిటీ రిపోర్ట్ పూర్తిస్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చేశారు.గ్రామీణ తపాలా ఉద్యోగులు నిరవేదిక సమ్మెలో తెలుగుదేశం నాయకులు,జనసేన నాయకులు,సిపిఐ నాయకులు పాల్గొని వారికి అండగా ఉంటామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామీణ డక్ సేవక్ నాగభూషణం,నలీం,వెంకటేశ్వర్లు,శివ,సుచంద్ర,సాయి,హరి,నరేంద్ర,నాగేంద్ర,మహబూబ్ బాషా,బ్రహ్మం,రమణ,సుబ్బరాయుడు,నాయక్,జమాల్,నరసింహులు,గురివిరెడ్డి భాస్కర్ రెడ్డి,కోటేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.ఫోటో:నాలుగవ రోజు సమ్మెలో గ్రామీణ తపాలా ఉద్యోగులు

## జనసేన పార్టీని ఆదరించండి :నాయకులు రామాంజనేయులు



మదనపల్లె, డిసెంబర్ 15 ప్రభాతవార్త :
జనసేన పార్టీని ఆదరించి వచ్చే ఎన్నికల్లో గెలిపించాలని ఆపార్టీ నియోజకవర్గ నాయకులు శ్రీరామ రామాంజనేయులు, జిలాల ప్రధాన కార్యదర్శి దారం అనితలు కోరారు. శుక్రవారం నీరుగట్టువారిపల్లెలోని 34వ వార్డు ఆర్‌ఆర్ లేవుట్, వినాయకస్వామి వీధి పరిసర ప్రాంతాల్లో ఇంటింటా జనసేన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్బంగా ప్రతి ఇంటికి వారు కరపత్రాలతో వెళ్ళి జగసేన పార్టీ సిద్దాంతాలను తెలియజేశారు. జనసేనపార్టీ అధికారంలోకి వస్తే పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను మంజూరు చేయడం జరుగుతుందన్నారు. జనసేన పార్టీ వ్యవస్తాపకులు పవన్‌కళ్యాణ్ ఆదేశాలతో నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటించడం జరుగుతుందన్నారు. టిడిపి, జనసేన పొత్తుతో పోటీచేసే ఎన్నికల్లో ప్రజలు ఆశీర్వదించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు టిడిపి క్లస్టర్ ఇన్‌చార్జ్ పసుపులేటి వినోద్‌కుమార్, శేఖర్, జనసేన నాయకులు దారం హరిప్రసాద్, దరణీకుమార్, చంద్రశేఖర్, శాంతమ్మ, రెడ్డమ్మ, రాజమ్మ తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకొన్న పారిశ్రామికవేత్త
### చంద్రబాబు సమక్షంలో టిడిపిలో చేరిన జయచంద్రారెడ్డి



మదనపల్లె(ములకలచెరువు), డిసెంబర్ 15 ప్రభాతవార్త :
తంబళ్ళపల్లె నియోజకవర్గంలోని మొలకలచెరువు మండలానికి చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త దాసరిపల్లె జయచంద్రారెడ్డి ఎట్టకేలకు తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకొన్నారు. శుక్రవారం విజయవాడలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సమక్షంలో ఆయన టిడిపిలో చేరారు. చంద్రబాబునాయుడు టిడిపి కండువా కప్పి జయంద్రారెడ్డిని పార్టీలోకి ఆహ్వానించారు. నియోజకవర్గంలోని తంబళ్ళపల్లె, పెద్దమండ్యం, కురబలకోట, మొలకలచెరువు, పిటిఎం, బి.కొత్తకోట మండలాలకు చెందిన పలువురు నాయకులతో పెద్దఎత్తున విజయవాడకు వాహనాల్లో వెళ్ళి ఆయన టిడిపి పార్టీలో చేరారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు అచ్చంనాయుడు సమక్షంలో పార్టీలో చేరడం జరిగింది.

## పుస్తకాలు చదవడం ప్రతి ఒక్కరూ
## అలవాటు చేసుకోవాలివన్‌టౌన్ సిఐ వల్లిబసు



మదనపల్లెక్రైం, డిసెంబర్ 15 ప్రభాతవార్త :
పుస్తకాలను చదవడం ప్రతి ఒక్కరూ అలవాటు చేసుకోవాలని మంచి పుస్తకం మంచి మిత్రునితో సమానమని మదనపల్లె వన్‌టౌన్ సిఐ వల్లిబసు అన్నారు. శుక్రవారం పట్టణంలోని గవర్నమెంటు ఆసుపత్రి ఎదుట విశాలాంధ్ర బుక్‌హౌస్‌ను సిఐ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుస్తకాలు చదవడం వల్ల జ్ఞాపకశక్తి పెంచుకోవచ్చునని తెలిపారు. తొపు క్రిష్ణప్ప మాట్లాడుతూ పుస్తకం చదవడంతో మంచి సమాజంవైపు నడిపిస్తుందని తెలిపారు. ఇక్కడ ఈ బుక్‌హౌస్ మూడు రోజులు ఉంటుందని మంచి పుస్తకాలు కొనుకొని చదవాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు క్రిష్ణప్ప, హెచ్‌సి రామ్మూర్తి, చంద్రశేఖర్‌లు పాల్గొన్నారు.

## మృతి చెందిన ఫోటోగ్రాఫర్ కుటుంబానికి ఆర్థికసాయం



మదనపల్లెక్రైం, డిసెంబర్ 15 ప్రభాతవార్త
వాల్మీకిపురంలో ఫోటోగ్రాఫర్ ప్రేమ్‌కుమార్ గత ఐదురోజుల క్రితం మృతి చెందాడు. దీంతో వారి కుటుంబసభ్యులకు ప్రగాడ సానుభూతి తెలుపుతూ మదనపల్లె ఫోటో, వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ప్రసాద్ ఆధ్వర్యంలో శుక్రవారం రూ.54,500లు ఆర్థిక సాయం చేశారు. ఈ ఆర్థికసాయం కార్యక్రమంలో కమిటీసభ్యులు భరత్, అవినాష్, ఇతర సభ్యులు పాల్గొన్నారు.

## రెడిడెంట్ డాక్టర్ పోస్టులకు ఇంటర్వ్యూలు



మదనపల్లెక్రైం, డిసెంబర్ 15 ప్రభాతవార్త :
మదనపల్లె మెడికల్ కాలేజిలలో విధులు నిర్వహించేందుకు నిర్వహించిన సీనియర్ రెసిడెంట్ డాక్టర్ పోస్టుల ఇంటర్వ్యూలకు సేవలు 15మంది మాత్రమే మెడిసన్ అభ్యర్థులు హాజరయ్యారు. మెడికల్ కళాశాలలో 56మంది రెసిడెంట్ డాక్టర్ పోస్టుల ఇంటర్వ్యూలకు కళాశాల ప్రిన్సిపాల్ మురళీధర్ తెలిపారు. ఈ క్రమంలో శుక్రవారం నిర్వహించిన ఇంటర్వ్యూలకు ఒక డెంటల్ డాక్టర్ పోస్టుకు ఏడుగురు పోటీ పడ్డారు. మిగిలిన మెడిసిన్, సర్జన్ గైనకాలజీ, ఆప్తల్మక,పెథలాజిస్ట్, బయోకెమిస్ట్రీ వైద్యుల పోస్టులకు కేవలం ఒకొక్కరు చొప్పున ఇంటర్వ్యూలకు హాజరయ్యారు. ఈ ఇంటర్వ్యూలను మెడికల్ కాలేజ్ డాక్టర్ బాయి, భారతి, అనిత, విజయకుమార్, దివాకర్లు ఇంటర్వ్యూలు చేశారు. తుది నివేధికలను ఉన్నతాధికారులకు పంపుతామని ప్రిన్సిపాల్ మురళీధర్ తెలిపారు.

## అయోధ్య రామ మందిరం అక్షింతలతో ర్యాలీ

ములకలచెరువు, డిసెంబర్ 15 ప్రభాతవార్త :
అయోధ్య రామ మందిరం నుంచి వచ్చిన 32 కలిశాల అక్షంతలను స్థానిక పిటిఎం రోడ్డు ఆంజినేయస్వామి ఆలయం నుంచి పెట్రోల్ బంకు వరకు ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా ఆయోధ్య రామ మందిరం భక్తులు మాట్లాడుతూ అయోధ్య రామమందిరం నుంచి వచ్చిన అక్షింతలను స్థానిక ఆంజినేయస్వామి ఆలయంలో పూజలు నిర్వహించి అనంతరం మండలంలోని 32 గ్రామాల్లోని ప్రజలకు అందజేయడం జరుగుతుందన్నారు. రామమందిరం నుంచి వచ్చిన ఈ అక్షింతలను ప్రతి ఒక్కరూ తీసుకోవాల్సిందిగా సూచించారు. ఈ కార్యక్రమంలో రామమందిరం సభ్యులు పాల్గొన్నారు.

## 11మంది పేకాలరాయుళ్ళు అరెస్టు



ములకలచెరువు, డిసెంబర్ 15 ప్రభాతవార్త :
ములకలచెరువు వ్యవసాయ మార్కెట్‌యార్డు నందు పేకాట ఆడుతున్న 11మందిని అరెస్టు చేసినట్లు ములకలచెరువు సిఐ మధు, ఎస్ఐ గాయత్రి పేర్కొన్నారు. సిఐ కథనం మేరకు వివరాలిలావున్నాయి. స్థానిక మార్కెట్‌యార్డులో పేకాట ఆడుతున్నట్లు సమాచారం రావడంతో సిఐ తమ సిబ్బందితో కలసి దాడులు నిర్వహించారు. ఈదాడుల్లో 11మందిని అరెస్టు చేసి వారి నుంచి రూ.23,500లు స్వాధీనం చేసుకొన్నారు. వీరిపై రెండు కేసులు నమోదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ మండల పరిధిలోని పెద్ద మార్కెట్‌యార్డులో జూదం ఆడటం వలన జూదంలో డబ్బులు పోగొట్టుకొన్న వారు టమోటాలు అమ్మడానికి వచ్చిన రైతుల నుంచి డబ్బులు దొంగలించేందుకు అవకాశం ఉందన్నారు. దీంతో మార్కెట్‌కు వచ్చే రైతులు జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. అనంతరం మార్కెట్‌యార్డు యజమానులు, మార్కెట్‌యార్డు సిబ్బందితోసిఐ సమావేశం ఏర్పాటుచేసి సూచనలు, సలహాలు ఇచ్చారు.

## ప్రభుత్వ భవనాలను ప్రారంభించిన ఎమ్మెల్యే ద్వారకనాథ్‌రెడ్డి

ములకలచెరువు, డిసెంబర్ 15 ప్రభాతవార్త:
మండలంలోని పలు ప్రభుత్వ భవనాలను తంబళ్ళపల్లె ఎమ్మెల్యే ద్వారకనాథ్‌రెడ్డి శుక్రవారం ప్రారంభించారు. మండలంలోని పెద్దపాలెంలో నిర్మించిన హెల్త్ సెంటర్, రైతు భరోసా కేంద్రం ములకలచెరువులో నిర్మించిన రైతు భరోసా కేంద్రం, సచివాలయం-1లను ఎమ్మెల్యే ద్వారకనాథ్‌రెడ్డి ప్రారంభించారు. మొదటగా సెంట్రల్ స్కూల్‌లో వైఎస్ఆర్ పార్టీ జెండావిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు సకాలంలో సేవలు అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం సచివాలయ వ్యవస్థను ప్రవేశపెట్టిందన్నారు. తద్వారా ప్రజలు సమస్యలు అప్పటికప్పుడే పరిష్కరించడం జరుగుతుందన్నారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా మండలంలోని రైతులకు అయా రైతు భరోసా కేంద్రాలలో కావాల్సిన ఎరువులు అందుబాటులో ఉంటాయన్నారు. దీంతో రైతులకు సకాలంలో ఎరువులు అందుబాటులో ఉండడంతో పాటు ఇతర సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. గ్రామీణ ప్రాంతాల ప్రజలు వైద్యం కోసం పట్టణాలకు వెళ్ళకుండా గ్రామాల్లోని వైద్యసేవలు అందించడానికి హెల్త్‌సెంటర్లు ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైకాపా కన్వీనర్ మాధవరెడ్డి, జడ్పిటిసి మోహన్‌రెడ్డి, ఎంపిపి సాయిలీల, మార్కెట్‌యార్డు ఛైర్మెన్ రజిత సురేంద్ర, జిల్లా ప్రధాన కార్యదర్శులు రవీంద్రారెడ్డి, విశ్వనాథ్, ఆముదాల మదుసూదన్‌రెడ్డి, మండల సర్పంచ్ సంఘం అధ్యక్షులు విష్ణువర్ధన్‌రెడ్డి, సర్పంచ్‌లు రహమత్, బి.చిన్న మేకల వెంకటరమణారెడ్డి, సుదర్శన్‌రెడ్డి, జయచంద్ర, ఎంపిటిసిలు అయిషా, చాంద్‌బాషా, రఫి, శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సర్పంచ్‌ల సంఘం అధ్యక్షురాలిగా కవితమ్మ



రామసముద్రం, డిసెంబర్ 15 ప్రభాతవార్త :
సర్పంచ్‌ల సంఘం అధ్యక్షురాలిగా గౌనివారి కవితమ్మ ఎన్నికైనట్లు మాజీ ఎమ్మెల్యే దొమ్మలపాటి రమేష్ తెలిపారు. మదనపల్లెలో జరిగిన పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో కవితమ్మ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా కవితమ్మ మాట్లాడుతూ పార్టీ తనకు అప్పగించిన బాధ్యత పట్ల పార్టీ విధివిదానాలకు కట్టుబడి ఉంటానని తెలిపారు. రామసముద్రం మండలం టిడిపి అధ్యక్షులు విజయకుమార్ గౌడు సతీమణి కావడం విశేషం.

## నేటి నుంచి ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్టు ఉద్యోగుల పెన్‌డౌన్



తంబళ్లపల్లె, డిసెంబరు 15, ప్రభాతవార్త: తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం శనివారం నుంచి పెన్‌డౌన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు సమగ్ర శిక్షలో పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్టు ఉద్యోగులు విలేకరులకు తెలిపారు. శుక్రవారం ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్టు ఉద్యోగులు మాట్లాడుతూ తమను ప్రభుత్వం వెంటనే రెగ్యులర్ చేయాలని మినిమం టైం స్కేల్ చెల్లించాలని హెచ్‌ఆర్ పాలసీ అమలు చేయాలని పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఎంఈవో త్యాగరాజుకు అందజేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని కోరారు. లేని పక్షంలో 19 వరకు పెన్‌డౌన్ నిర్వహించి 20వ తేదీ నుంచి నిరవదిక సమ్మెకు దిగుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్టు ఉద్యోగులు రాజశేఖర్, సుధాకర్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యకరమైన కాన్పులు చేపట్టండి




సంబేపల్లె, డిసెంబరు 15, ప్రభాతవార్త: ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఆరోగ్యకరమైన కాన్పులు చేపట్టాలని వైద్యాధికారి డా.కొండయ్య తెలిపారు. శుక్రవారం సంబేపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తనిఖీ చేపట్టారు. సంబేపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం చిన్న బిడ్డకు జన్మనిచ్చిన తల్లితో ఆరోగ్య పరిస్థితులపై అడిగి తెలుసుకున్నారు. అనంతరం రికార్డులను పరిశీలించారు. వైద్య పరీక్షలపై పలు సూచనలు సలహాలను ఇచ్చారు. మాతా శిశు మరణాలను తగ్గించేందుకు ముందస్తుగా గర్భవతులను బాలింతలను గుర్తించి ఆరోగ్యకరమైన సూచనలు సలహాలను అందించాలని సిబ్బందికి తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉండి మెరుగైన వైద్య పరీక్షలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఎంఅండ్‌హెచ్‌వో కార్యాలయ అడ్మినిస్ట్రేటీవ్ అధికారి మధుసూదన్‌రెడ్డి, సంబేపల్లె ప్రాథమిక వైద్యాధికారి సూర్యనారాయణరెడ్డి, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పొట్టి శ్రీరాములుకు ఘన నివాళులు



పీలేరు, డిసెంబరు 15 ప్రభాతవార్తః అమరజీవి పొట్టి శ్రీరాములుకు యూటీఎఫ్, ఉపాధ్యాయులు ఘనంగా నివాళులు అర్పించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాదన కోసం ఆమరణ నిరాహార దీక్ష చేపట్టి ప్రాణాలు అర్పించిన పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా శుక్రవార స్థానిక ఎంఈఓ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఆత్మశాంతిని కోరుకుంటూ జోహార్లు పలికారు. ఈకార్యక్రమంలో ఎంఈఓ లోకేశ్వరరెడ్డి, పద్మావతి యూటీఎఫ్ పీలేరు మండల అద్యక్ష, ప్రధాన కార్యదర్శులు సుధాకర్, వేణుగోపాల్, జిల్లా నాయకులు శివారెడ్డి, అక్రమ్‌బాషా, సుబ్రమణ్యం, విశ్వనాదరెడ్డి, కూన సత్యనారాయణ, వేణుగోపాల్, బాలాజీ, రాజేష్, హరి, వెంకటేష్ , బాల తదితరులు పాల్గొన్నారు.